నేటి దినపత్రిక
సూర్య
18వ వసంతంలోకి
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
గురువారం | 30 జనవరి 2025 | పేజీలు 8

మైనర్ బాలికపై అఘాయిత్యం కేసులో..

# నిందితుల అరెస్ట్

– నగర డీఎస్పీ సింధుప్రియ వెల్లడి –



ఒంటరిగా కనిపించిన మైనర్ బాలికతో అసభ్యంగా ప్రవర్తించాడు ఓ ప్రబుద్ధుడు.. అతని చెర నుండి ఆ అమ్మాయిని కాపాడుతున్నట్లుగా నటించి ఏకంగా అఘాయిత్యమే చేశాడు మరొక దుర్మార్గుడు.. సభ్య సమాజం తలదించుకునేలా ప్రవర్తించిన ఇద్దరు నిందితులను సంతపేట సీఐ దశరథ రామారావు ఆధ్వర్యంలో సకాలంలో స్పందించి ఫోక్సో కేసు నమోదు చేసి అరెస్టు అనంతరం కటకటాల వెనక్కి నెట్టారు.

వివరాలు 2లో



ఇంటర్ పరీక్షలకు

# పకడ్బందీ ఏర్పాట్లు

- ఫిబ్రవరి 5 నుంచి ఇంటర్ ప్రాక్టికల్స్
- మార్చి 1 నుంచి ఇంటర్ సాధారణ పరీక్షలు
- పరీక్షా కేంద్రాల్లో అన్ని భద్రతా చర్యలు
- జిల్లా రెవెన్యూ అధికారి ఉదయ భాస్కర్‌రావు

**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :**

జిల్లాలో ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు సంబంధిత అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలని జిల్లా రెవెన్యూ అధికారి ఉదయ భాస్కర్‌రావు సూచించారు. బుధవారం ఉదయం కలెక్టరేట్‌లోని డీఆర్‌వో ఛాంబర్‌లో ఇంటర్ పరీక్షలపై కోఆర్డినేషన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఆర్‌వో ఉదయ భాస్కర్‌రావు మాట్లాడుతూ.. జిల్లాలో ఫిబ్రవరి 5వ తేదీ నుంచి ఇంటర్ ఒకేషనల్, 10వ తేదీ నుంచి ఇంటర్ జనరల్ ప్రాక్టీకల్స్ 20వ తేదీ వరకు జరుగుతాయన్నారు. మార్చి 1వ తేదీ నుంచి 20వ తేదీ వరకు ఇంటర్ సాధారణ పరీక్షలు నిర్వహించేందుకు ఇంటర్‌బోర్డు ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. ప్రధానంగా పరీక్షల సమయంలో పరీక్షా కేంద్రాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా చూడాలని విద్యుత్‌శాఖ అధికారులను ఆదేశించారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో ప్రథమ చికిత్స కేంద్రాలను ఏర్పాటు చేయాలని డీఎర్‌హెచ్‌వోకు సూచించారు. పరీక్షా పత్రాలను జిల్లా కంట్రోల్ రూం నుంచి సెంటర్లకు పటిష్ట భద్రత మధ్య తరలించాలని, పరీక్షా కేంద్రాల వద్ద బందోబస్తు చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులకు సూచించారు. పరీక్షా

మిగతా 2లో

పేదలకు ప్రయోజనాలు విషయంలో..

# నిర్లక్ష్యం వీడాలి

సచివాలయ ఉద్యోగులకు ఎమ్మెల్యే సోమిరెడ్డి పిలుపు



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** గిరిజనుల అభ్యున్నతిపై ప్రత్యేక దృష్టి పెట్టడంతో పాటు ఒకరితో ఒకరు సమన్వయం చేసుకుంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని మాజీమంత్రి సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కోరారు. బుధవారం మనుబోలులోని చేరెడ్డి రామ చంద్రారెడ్డి కళ్యాణ మండపంలో మండలంలోని అన్ని సచివాలయాల ఉద్యోగులతో సమీక్ష నిర్వహించిన సందర్భంగా ఆయన ప్రసంగించారు. ఫిబ్రవరి 15లోపు ప్రతి ఉద్యోగి ఇంటింటికీ వెళ్లి ఆధార్, రేషన్ కార్డులు లేనివారితో పాటు అర్హత ఉన్నా.. ప్రభుత్వ పథకాలు పొందలేకపోతున్న వారి వివరాలను సేకరించాలని ఆదేశించారు. సచివాలయ వ్యవస్థ వచ్చి ఐదేళ్లవుతున్నా.. ఒక్కో సచివాలయంలో 10 మంది ఉద్యోగులుంటున్నా కనీసం ఆధార్‌కార్డులు

-మిగతా 2లో

చిన్న క్రాక మత్స్యకార సొసైటీ విషయంలో..

# ఇరు వర్గాల ఘర్షణ

సొసైటీలో సభ్యత్వం లేని వారి హల్‌చల్ - పోలీసుల జోక్యంతో సద్దుమణిగిన వివాదం



జలదంకి చిన్న క్రాక మత్స్యకార సొసైటీ సభ్యుల మధ్య బుధవారం ఘర్షణ వాతావరణం నెలకొంది. సొసైటీకి చెందిన ఇరువర్గాలు రిజర్వాయర్ కట్టపై వాదోప వాదాలకు దిగారు. పోలీసులు రంగ ప్రవేశం చేసి చెదరగొట్టడంతో వివాదం సద్దుమణిగింది. వివరాలిలా ఉన్నాయి.

2లో

గొల్లపల్లి సర్పంచ్‌కి

# చెక్ పవర్ రద్దు !

పలు అవినీతి ఆరోపణలపై అధికారుల ఉత్తర్వులు



**చేజర్ల, మేజర్‌న్యూస్ :**

చేజర్ల మండలంలోని గొల్లపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ వెండిపల్లి జయంతి చెక్ పవర్ రద్దుచేస్తూ జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. నిధులు దుర్వినియోగానికి పాల్పడిందంటూ గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు సోమశిల కాలువ 24ఎల్ చైర్మన్ ఉడత హజరత్తయ్య ఉన్న ఆధారాలతో అధికారులకు అందజేసిన ఫిర్యాదు మేరకు వచ్చిన ఆరోపణలపై జరిపిన విచారణ నేపథ్యంలో సర్పంచ్ జయంతి చెక్ పవర్‌ను ఆరు నెలల పాటు రద్దు చేస్తూ.. ఈ మేరకు డీపీవో ఆదేశాలు జారీ చేశారు. సంబంధించిన ఉత్తర్వులు అందనంత వరకు ఆమెకు అనుమతి చొద్దని జిల్లా అధికారులు ఉత్తర్వులో పేర్కొన్నారు.

చివరి నిమిషంలో..

# పోటా పోటీ




2లో

శ్రీస్వామి అమ్మవార్లను దర్శించుకున్న

# ఏఎస్పీ సౌజన్య



**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డిపాలెం మండలం జొన్నవాడ గ్రామంలో ప్రసిద్ధి చెందిన ప్రముఖ పుణ్యక్షేత్రంగా బాసిల్లుతున్న శ్రీ మల్లికార్జునస్వామి, కామాక్షితాయి దేవస్థానాన్ని నెల్లూరు జిల్లా అదనపు సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ సిహెచ్ సౌజన్య దంపతులు సందర్శించారు. ఈ సందర్భంగా దేవస్థాన కార్యనిర్వహణాధికారి

-మిగతా 2లో

# చివరి నిమిషంలో.. పోటా పోటీ !

**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** టీడీపీలో ఆ ముగ్గురు అంకితభావంతో పని చేసిన శిక్షితులైన నాయకులు.. టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత నామినేటెడ్ పోస్టులను భర్తీ చేస్తుడడంతో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పదవికి తీవ్ర పోటీ ఏర్పడి ఉంది. ఈసారి చైర్మన్ పదవిని అనేక మంది ఆశించినా.. ప్రధానంగా తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్ రెడ్డి, నెల్లూరు జిల్లా మీడియా కోఆర్డినేటర్, రూరల్ పొలిటికల్ మేనేజర్ జలదంకి సుధాకర్, తెలుగు యువత జిల్లా పార్లమెంటు అధ్యక్షుడు కాకర్ల తిరుమల నాయుడు మధ్య పోటా పోటీ నెలకొంది. ఈ ముగ్గురి పేర్లను తెలుగుదేశం పార్టీ అధిష్టానం పరిశీలిస్తోంది. తెలుగుదేశం పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు నుంచి టీడీపీ సీనియర్ నేత చేజర్ల వెంకటేశ్వర్‌రెడ్డితో పాటు జలదంకి సుధాకర్ తెలుగుదేశం పార్టీ కార్యక్రమాలలో నిరంతరం పాల్గొంటూ.. పార్టీ బలోపేతం కోసం తమవంతుగా కృషి చేశారు. కాకర్ల తిరుమల నాయుడు ఎస్‌ఎఫ్‌ఐ నుంచి తెలుగుదేశం పార్టీలోకి వచ్చిన దగ్గర నుంచి కూడా తెలుగుదేశం పార్టీ పట్ల నిబద్ధతతో పని చేస్తున్నారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ పదవిని ముగ్గురు ఆశిస్తుండడంతో పార్టీ అధిష్టానం కూడా వీరిలో ఎవరిని ఎంపిక చేయాలో తీవ్రంగా ఆలోచన చేస్తోంది. నెల్లూరు జిల్లా మంత్రి పొంగూరు నారాయణతో పాటు టీడీపీ ముఖ్య నేతలు బీదా రవిచంద్ర, పార్లమెంటు అధ్యక్షులు అబ్దుల్ అజీజ్‌తో పాటు ఎమ్మెల్యేల అభిప్రాయాలను కూడా పరిగణలోకి తీసుకుంటున్నారు. ఇప్పటికే ముగ్గురు నేతలు కూడా తమవంతు ప్రయత్నాల్లో ఉన్నారు. ఫిబ్రవరి మొదటి వారంలోగా జిల్లా గ్రంథాలయ సంస్థకు సంబంధించి చైర్మన్‌తో పాటు డైరెక్టర్ల పదవులను కూడా భర్తీ చేయనున్నారు. దీంతో

- జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేసులో చేజర్ల, జలదంకి, కాకర్ల
- ముగ్గురి పేర్లను పరిశీలిస్తున్న టీడీపీ అధిష్టానం
- మరో వారంలోగా అధికారిక ప్రకటన




నెల్లూరు జిల్లాలో చివరి నిమిషంలో రాజకీయాలు జోరుగా సాగుతున్నాయి.

## మైనర్ బాలికపై అఘాయిత్యం కేసులో..నిందితుల అరెస్ట్ : నగర డీఎస్పీ సింధుప్రియ వెల్లడి



**నెల్లూరు క్రైం, మేజర్‌న్యూస్ :** ఒంటరిగా కనిపించిన మైనర్ బాలికతో అసభ్యంగా ప్రవర్తించాడు ఓ ప్రబుద్ధుడు.. అతని చెర నుండి ఆ అమ్మాయిని కాపాడుతున్నట్లుగా నటించి ఏకంగా అఘాయిత్యమే చేశాడు మరొక దుర్మార్గుడు.. సభ్య సమాజం తలదించుకునేలా ప్రవర్తించిన ఇద్దరు నిందితులను సంతపేట సీఐ దశరథ రామారావు ఆధ్వర్యంలో సకాలంలో స్పందించి ఫోక్సో కేసు నమోదు చేసి అరెస్టు అనంతరం కటకటాల వెనక్కి నెట్టారు. ఈ సందర్భంగా బుధవారం సంతపేట పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నగర డీఎస్పీ సింధుప్రియ వివరాలను వెల్లడించారు. సంతపేటలోని ఓ పాఠశాలలో 8వ తరగతి చదువుకుంటున్న మైనర్ బాలిక కనిపించడం లేదంటూ, 26వ తేదీ ఉదయం పాఠశాల సిబ్బంది సంతపేట పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అందుకున్న సీఐ దశరథ రామారావు తన సిబ్బందితో కలిసి బాలిక కోసం అన్నిచోట్ల గాలింపు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో బాలికని కనుగొని విచారించగా.. సైదాపురంకు చెందిన దండే నిరంజన్ అనే వ్యక్తి పాఠశాల నుండి బాలికను మాయమాటలు చెప్పి సౌత్ రైల్వేస్టేషన్ పరిసరాల్లోకి తీసుకెళ్లి అసభ్యంగా ప్రవర్తిస్తుండగా.. స్థానికులు గమనించి మందలించగా, బాలిక అతని చెర నుండి తప్పించుకుని వెళ్లిపోయే క్రమంలో స్థానిక బీవీ నగర్‌కు చెందిన పెంచల పృథ్వి అలియాస్ రాజేష్ అనే యువకుడు సదరు బాలికను వెంబడించి జాగ్రత్తగా ఇంటికి చేరుస్తానని మాయమాటలు చెప్పి తన ఇంటికి తీసుకెళ్లి బాలికపై పలుమార్లు అత్యాచారానికి ఒడికట్టాడని, అనంతరం బాలికను తీసుకొచ్చి ఆత్మకూరు బస్టాండ్ వద్ద వదిలిపెట్టి వెళ్లిపో యాడన్నారు. నిందితుల్లో మొదటి వాడైన దండే నిరంజన్‌ను, రెండవ నిందితుడు రాజేష్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసులో ప్రతిభ కనబ రిచిన సంతపేట సీఐ దశరథ రామారావు, ఎస్సై బాలకృష్ణ, సిబ్బందిని డీఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# ప్రజా సమస్యలపై సోమిరెడ్డి ప్రత్యేక గ్రీవెన్స్



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** వైసీపీ పాలనలో కుప్పలు తెప్పలుగా పేరుకుపోయిన సమస్యలు పరిష్కారం కోసం బుధవారం మనుబోలులో ప్రత్యేక గ్రీవెన్స్‌ను సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి నిర్వహించారు. అర్జీలు సమర్పించేందుకు వందలాదిగా ప్రజానీకం తరలివచ్చారు. అందరి సమస్యలను ఆలకించి, అర్జీలు స్వీకరించడంతో పాటు ప్రతి విన్నపాన్ని ఆన్‌లైన్ చేయించారు. కార్యక్రమం ప్రారంభంలో సాంస్కృతిక ప్రదర్శనలతో అలరించిన జెడ్పీ హైస్కూలు చిన్నారులను సామిరెడ్డి అభినందించారు. మనుబోలు నిర్వహించిన ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమాన్న ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఇప్పటికే వెంకటాచలం, పొదలకూరు మండలాల్లోనూ ఈ కార్యక్రమాలు పూర్తి చేశామని, ఇప్పటి వరకు ఆన్‌లైన్‌లో సుమారు 3 వేల వరకు అర్జీలు నమోదయ్యాయని పేర్కొన్నారు. అధికారులు ఎప్పటికప్పుడు వాటిపై సమీక్షలు నిర్వహించుకుంటూ సమస్యలు పరిష్కరించాలన్నారు. త్వరలోనే తోటపల్లి గూడూరు, ముత్తుకూరు మండలాల్లోనూ స్పెషల్ గ్రీవెన్సులు నిర్వహిస్తామన్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలో వేలాది సమస్యలు పేరుకుపోవడం దురదృష్టకరమన్నారు. ఎక్కువ శాతం అర్జీలు పింఛన్లు రావడం లేదని, ఇళ్ల స్థలాలు లేవని, ఇళ్లు మంజూరు చేయాలని కోరడంతో పాటు భూఆక్రమణలు, భూ సమస్యల గురించే వస్తున్నాయన్నారు. ప్రతి ఊరిలో సచివాలయం ఉద్యోగులు 10 మంది పైగా ఉన్నా సమస్యలు ఇలా ఎందుకు పేరుకు పోయాయో అర్థం కావడం లేదన్నారు. అర్జీదారులు, బాధితుల్లో ఎక్కువ శాతం మంది గిరిజనులు, దళితులు ఆ తర్వాత బీసీలేనన్నారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో పేదలు నలిగిపోయారని, గిరిజనులు కనీసం ఆధార్ కార్డులు పొందలేక, పింఛన్లకు దూరమైపోయారన్నారు. గత ప్రభుత్వంలో వైసీపీ నేతలు పెత్తనాలు చేసి ఇష్టానుసారంగా భూ రికార్డులు మార్చేసుకోవడంతో సమస్యలు పెరిగిపోయాయన్నారు. ఇకపై అలా జరిగే ప్రసక్తే లేదని, వైసీపీ పాలనలో జరిగిన తప్పులన్నింటిని సరిదిద్దుతామని స్పష్టం చేశారు.

### పేదలకు ప్రయోజనాలు విషయంలో.. నిర్లక్ష్యం వీడాలి

(మొదటి పేజీ తరువాయి)

కూడా ఇప్పించలేని పరిస్థితులు ఉండటంపై ఆవేదన వ్యక్తంచేశారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యాన్ని ఎట్టి పరిస్థితుల్లో సహించబోమని హెచ్చరించారు. పంచాయతీ కార్యదర్శులు కూడా నిర్లక్ష్యాన్ని వీడి ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరించాలని సూచించారు. సచివాలయాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తానని వెల్లడించారు. సచివాలయ ఉద్యోగులను ఇబ్బందిపెట్టే ఉద్దేశం తనకు లేదని, చిన్న వయస్సులో ఉద్యోగాల్లో చేరిన వారంతా తనకు బిడ్డలతో సమానమని, బాధ్యతగా పనిచేయాలని మాత్రమే చెబుతున్నానని స్పష్టంచేశారు.

## ఇంటర్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

(మొదటి పేజీ తరువాయి)

పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టాలని మున్సిపల్ అడిషనల్ కమిషనర్‌కు సూచించారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తాగునీరు, విద్యుత్ సరఫరా, కుర్చీలు, ఫ్యాన్లు మొదలైన మౌలిక వసతులు సమకూర్చుకోవాలని, అన్ని పరీక్షా కేంద్రాలను ముందుగా పర్యవేక్షించాలని ఆర్‌ఐవోకు సూచించారు. ఆర్టీసీ అధికారులు పరీక్ష కేంద్రాలకు విద్యార్థులకు సకాలంలో చేరుకునేలా బస్సులను నడపాలని సూచించారు. అవసరమైన చోట ప్రత్యేకంగా బస్సులు ఏర్పాటు చేయాలన్నారు. ఇంటర్ ప్రాక్టీకల్స్, సాధారణ పరీక్షలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని ముందస్తు చర్యలు ఎలాంటి లోటుపాట్లు లేకుండా చేపట్టాలని అధికారులకు సూచించారు. తొలుత ఆర్‌ఐవో శ్రీనివాసరావు మాట్లాడుతూ.. జిల్లాలో 141 సెంటర్లలో ఇంటర్ ప్రాక్టీకల్స్, 79 సెంటర్లలో ఇంటర్ సాధారణ పరీక్షలు నిర్వహించనున్నట్లు చెప్పారు. ఇంటర్ ప్రాక్టీకల్స్‌కు 25782 మంది విద్యార్థులు, ఇంటర్ పరీక్షలకు 54,200 మంది విద్యార్థులు హాజరు కానున్నట్లు ఆయన చెప్పారు. ఇంటర్ పరీక్షలకు సంబంధించి ఏవైనా సందేహాలుంటే విద్యార్థులు కాల్ సెంటర్ నెంబరు 0861-2320312లో సంప్రదించాలని ఆయన విద్యార్థులకు సూచించారు. పరీక్షల నిర్వహణకు సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో అన్ని ఏర్పాట్లు చేపడుతున్నట్లు ఆయన చెప్పారు. సమావేశంలో మున్సిపల్ అడిషనల్ కమిషనర్ వైఓ నందన్, డీఎంఅండ్‌హెచ్‌వో సుజాత, డీఈవో బాలాజీరావు, విద్యుత్‌శాఖ ఎస్‌ఈ విజయన్, జిల్లా వృత్తి విద్యాశాఖాధికారి మధుబాబు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీస్వామి అమ్మవార్లను దర్శించుకున్న ఏఎస్పీ సౌజన్య

(మొదటి పేజీ తరువాయి)

అర్వభూమి వెంకట శ్రీనివాసులు రెడ్డి.. ఆలయ మర్యాదలతో అతిథులకు స్వాగత ఏర్పాట్లు చేశారు. అనంతరం అతిథులు ఆలయ ప్రదక్షిణం చేసి శ్రీ స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు అతిథిలు గోత్రనామములతో శ్రీ మల్లికార్జునస్వామి వారికి సహస్ర నామార్చన పూజ, శ్రీ కామాక్షితాయి అమ్మవారికి ఖడ్గమాల పూజ శ్రీ లక్ష్మీగణపతి స్వామివారికి, శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారికి అష్టోత్తరశత నామార్చన, పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు అతిథులను శేషవస్త్రంతో సత్కరించి, ప్రసాదం అందచేశారు.

### చిన్న క్రాక మత్స్యకార సొసైటీ విషయంలో..

# ఇరు వర్గాల ఘర్షణ



**జలదంకి, మేజర్‌న్యూస్ :** చిన్నక్రాక రిజర్వాయర్ మత్స్యకార సొసైటీలో ఎస్సీ కులానికి చెందిన 574 మంది సభ్యులు ఉన్నారు. ఈ సొసైటీకి సంబంధించి ప్రతి ఐదు సంవత్సరాలకు ఒక్కోసారి ఫిషర్మెన్ అధికారుల సమక్షంలో ఎన్నికలు నిర్వహించుకొని జనరల్ బాడీ ఏర్పాటు చేసుకుం టారు. వారి సహకారంతో సభ్యుల కుటుంబాలకు చేపలు అందిస్తూ అన్ని కుటుంబాలు ఆర్థికంగా భరోసా కల్పించుకుంటారు. అలాగే సొసైటీని కూడా సఖ్యతగా నడుపుకుంటారు. దీనికి సంబంధించి 2020 లో ఫిషర్మెన్ అధికారుల సమక్షంలో ఎన్నికలు నిర్వహించుకుని నిబంధనలను పాటిస్తూ సొసైటీ సభ్యులు ఎలాంటి వివాదాలు లేకుండా సమర్థవంతంగా సొసైటీ నడిపించుకుంటున్నారు. అయితే ఈ సొసైటీకి సంబంధించి 2025, జనవరి 6వ తేదీకి పదవి కాలం ముగిసింది. ఈ క్రమంలో బుధ వారం మధ్యాహ్నం సొసైటీలో ఉన్న 574 మంది సభ్యులో ఉండగా, కేవలం 10 మంది సభ్యత్వం ఉన్నవారు.. సభ్యత్వం లేని కొంత మందిని తీసుకువచ్చి అక్కడ హల్‌చల్ చేశారు. అంతేకాకుండా చెరువులో వారందరూ కలిసి చేపలు వదిలేందుకు ప్రయత్నాలు చేశారు. ఈ విషయం తెలుసుకున్న సొసైటీలోని అధిక మంది సభ్యులు అక్కడికి చేరుకొని నిబం ధనలకు విరుద్ధంగా చేపలు వదలడం ఏమిటి ? అని వారితో ఘర్షణకు దిగారు. నిబంధనలు ప్రకారం ఎన్నికలైనా జరగాలి లేదా ఏకగ్రీవంగా అయినా సొసైటీ సభ్యుల మద్దతుతో చేపల వదిలే విషయం ఉండాలి కానీ, ఇలా ప్రవర్తించడం ఏమిటని వాగ్వాదానికి దిగారు. దీంతో ఇరు వర్గాల మధ్య కొంతసేపు ఉద్రిక్త వాతావరణం చోటు చేసుకుంది. ఈ విషయం తెలుసుకున్న జలదంకి ఎస్ఐ లతీపునీస, కలిగిరి సీఐ వెంకట నారాయణలు సంఘటన స్థలానికి చేరుకొని ఇరువర్గాలను చెదరగొట్టారు. ఈ విషయంపై జలదంకి ఎస్ఐ లతిపునీసను వివరణ కోరగా.. చిన్న క్రాక మత్స్యకారులు సొసైటీకి కట్టపై సంబంధించి ఘర్షణ జరుగుతుందని సమాచారం అందడంతో తమ సిబ్బంది అక్కడికి చేరుకొని శాంతి భద్రతలను పర్యవేక్షించినట్లు తెలిపారు.

# ముత్తుకూరు జడ్పీ హైస్కూల్‌ను మోడల్ స్కూల్‌గా మారుస్తాం

## హై స్కూల్ ప్రాంగణాన్ని పరిశీలించిన జిల్లా కమిటీ బృందం



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రంలోని రాష్ట్ర ప్రభుత్వ జడ్పీ ఉన్నత పాఠశాలను మోడల్ స్కూల్‌గా మార్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంది. జిల్లాలో మూడు పాఠశాలలను ఎంపిక చేయగా దీనిలో ముత్తుకూరు హైస్కూలు ప్రతిపాదన ఉంది. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ కమిటీని నియామకం చేయగా ఈ మేరకు బుధవారం కమిటీ బృందం అధికారులు జడ్పీ హైస్కూల్ పరిశీలించారు. కమిటీ అధికారులైన శోభా రాణి, వెంకటలక్ష్మి, దేవి, వెంకటసుబ్బయ్య, సుధీర్ బాబుతో పాటు మండల విద్యాశాఖ అధికారులు మధుసూదన్, హేమ సుందర్ సిబ్బంది ఉన్నారు. ఈ సందర్భంగా స్కూల్ హెడ్మాస్టర్ శ్రీనివాసులు రెడ్డితో మాట్లాడారు. మౌలిక సదుపాయాలు, తరగతి గదులు, విద్యార్థుల సంఖ్య, ఉపాధ్యాయులు తదితర అంశాల పైన చర్చించారు. అనంతరం అధికారులు మీడియాతో మాట్లాడారు. మోడల్ స్కూల్ మార్పుపై పరిశీలించిన అంశాలను జిల్లా కలెక్టర్‌కు నివేదిక అందజేస్తామని కమిటీ అధికారులు తెలియజేశారు. కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం చేయుటకు రక్తదాతలు విరివిగా ముందుకు రావాలి



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో ఏరియా వైద్యశాలలో నిత్యము పేద రోగులు వస్తుంటారు, పోతుంటారు ఎక్కువగా గర్భిణీ స్త్రీలు ఏరియా వైద్యశాలకు వచ్చినప్పుడు బాలింతలకు ఆపరేషన్ సమయంలో వారికి రక్తం అత్యవసరం అయినప్పుడు అక్కడ దొరకకపోతే చాలా ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడతాయని కాబట్టి ప్రతి యువకుడు, రక్త దాతలు ప్రభుత్వ ఏరియా వైద్యశాలలోని రక్తదానం చేయాలని ఆయన బుధవారం పిలుపునిచ్చారు. రక్తదాతల మోటివేటర్స్కు వారియర్స్ టీం, ఏరియా వైద్యశాల బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ విజయవాణి మున్సిపల్ కమిషనర్ ని కలిసి తను ఏరియా వైద్యశాలలో మోటివేటర్స్‌ను ప్రేరేపించి రక్తదానం అందించేందుకు సహకరించినందుకు ప్రశ్నించాపత్రాన్ని అలాగే పూల మొక్కను అందజేశారు. ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేసినందుకుగాను వారు ఈ ప్రశంస పత్రాలను అందించడం జరిగిందని తెలిపారు. ఉచితంగా పేద ప్రజలకు రక్తం అందించాలంటే వైద్యశాలలో రక్తం ఉండాలని తెలిపారు. కాబట్టి ప్రతి ఒక్కరూ రక్తదాతలను యువకులను ప్రేరేపించి ఏరియా వైద్యశాలలోనే రక్తదానం చేసేందుకు సహకరించాలని, ఈ సందర్భంగా బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ విజయ వాణి తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లడ్ బ్యాంక్ వారియర్స్ మోటివేటర్స్ వినయ్ కుమార్, అబ్దుల్ హాలీం తదితరులు పాల్గొన్నారు.

# రైతు సేవా కేంద్రాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం



**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** మండలంలోని రేబాల, దామరమడుగు రైతు సేవా కేంద్రాలలో బుధవారం పొలంపిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ డి. విజయ్ కుమార్ నాయక్ మాట్లాడుతూ.. మాని పండు తెగులు నివారణకు ప్రోపికొనజోల్ 1 మిల్లీలీటరు/ఒక లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని సూచించడం జరిగింది. మండల వ్యవసాయ అధికారి ఎం.సురేంద్రరెడ్డి మాట్లాడుతూ.. ప్రతి రైతు తప్పనిసరిగా రైతు సేవా కేంద్రాలలో ఉన్నటువంటి విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ సంప్రదించి ఈ పంటలో వారు సాగు చేసిన విస్తీర్ణాన్ని నమోదు చేసుకోవాలని తెలియ జేయడం జరిగింది. ఈ పంటలో నమోదైన రైతులకు మాత్రమే ప్రభుత్వం ఏర్పాటు చేసేటువంటి దాన్యం కొనుగోలు కేంద్రాలలో వారి ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ పంట చేసుకున్న ప్రతి రైతు తప్పనిసరిగా ఈకేవైసీ కూడా చేయించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వీఏఏ బి.పవన్ కుమార్, రైతులు పాల్గొన్నారు.

# ఎల్‌సీడీసీ కార్యక్రమం పరిశీలన




**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లాలో జరుగుతున్న ఎల్‌సీడీసీ కార్యక్రమాన్ని (కుష్టు వ్యాధిపై) పర్యవేక్షించడానికి ఢిల్లీ నుండి సెంట్రల్ లెప్రసీ డివిజనల్ నుండి చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రంగనాథ్ కన్సల్టెంట్ డాక్టర్ పురోహిత జిల్లాలో జరుగుతున్న ఎల్‌సీడీసీ కార్యక్రమం జిల్లా స్థాయిలోనూ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం స్థాయిలోనూ సబ్ సెంటర్ వారిగా బుధవారం పరిశీలించారు. ప్రోగ్రాం యొక్క తీరుతెన్ను గ్రామ స్థాయిలో ఆశా నిర్వహిస్తున్న సర్వేను నిశితంగా పరిశీలించారు. అదేవిధంగా కొడవలూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి అక్కడ జరుగుతున్న సర్వేను పరిశీలించి సంతృప్తి వ్యక్తపరిచారు. తరువాత అక్కడ నుండి జనరల్ హాస్పిటల్లో ఉన్న టెంపరరీ హాస్పిటల్లో ఉన్న కుష్టు వ్యాధిగ్రస్తులకు కేటాయించిన టిహెచ్ వార్డును సందర్శించి సంతృప్తి వ్యక్తపరిచారు. తర్వాత జిల్లాలో ఉన్నటువంటి డిఎఫ్ఐటిని సందర్శించి అక్కడ జరుగుతున్న సేవలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారిని డాక్టర్ బి.సుజాత, జిల్లా కుష్టు ఎయిడ్స్, టీబీ అధికారి డాక్టర్ ఎస్కే ఖాదరవల్లి జిల్లా న్యూక్లియర్స్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సురేంద్రబాబు టీహెచ్ వార్డ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సునీత డిఎఫ్ఐటి కోఆర్డినేటర్ సతీష్, ఫిజియోథెరపిస్తున్న నరసింహులు, మోహన్ రావు, మల్లమ్మ, ప్రసాదాచారి తదితరులు పాల్గొన్నారు.

## రికార్డుల పకడ్బందీగా నిర్వహించాలి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండల పరిషత్ కార్యాలయాల్లో రికార్డుల నిర్వహణ పకడ్బందీగా నిర్వహించాలని జడ్పీ సీఈవో విద్యారమ సూచించారు. సాధారణ తనిఖీల్లో భాగంగా బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వివిధ విభాగాలకు సంబంధించి 28 రికార్డులను ఆమె క్షుణ్ణంగా పరిశీలించారు. రికార్డుల నిర్వహణ బాగుందని సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం విధి నిర్వహణలో విశిష్ట సేవలందించిన కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ సయ్యద్ ఖాజానవాజ్‌కు ప్రశంసాపత్రం అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అప్పాజీ, కార్యాలయ ఏవో సీహెచ్ పద్మజ, జూనియర్ అసిస్టెంట్ సమద్, డీఈవో ఇమ్రాన్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలల్లో వసతుల పరిశీలన



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని పీఎంశ్రీ పథకం కింద ఎంపికైన పాఠశాలల్లో బుధవారం సీఆర్డీఏ డీఆర్పీ జీ.కల్యాణ్ వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత, దళితవాడ ప్రాథమిక, మండలంలోని జీ.చెరువుపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలను పరిశీలించారు. ఆయా పాఠశాలల్లో మౌలిక వసతులు, క్రీడా మైదానాలు, మరుగుదొడ్లు, నాడు-నేడు పథకం కింద జరిగిన పనులు, ఉపాధ్యాయుల, విద్యార్థుల హాజరు శాతాన్ని పరిశీలించారు. అంతనరం పేరెంట్స్ మేనేజ్మెంట్ కమిటీతో గ్రామసభనిర్వహించి పాఠశాలల స్థితిగతులపై ఉన్నతాధికారులకు నివేదిక అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం షబ్బీర్, ఉపాధ్యాయులు రామకృష్ణారెడ్డి, నరసింహా, విశ్రాంత హెచ్ఎం కలీం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఒకటి నుండి ప్రతిష్టా మహొత్సవాలు

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని గండిపాలెం పాన్నెబోయిన చెంచురామయ్య జలాశయ ఆపరణలో నూతనంగా నిర్మించిన శ్రీఅభయాంజనేయస్వామి, దాత్తాత్రేయస్వామి వార్ల నూతన విగ్రహ ప్రతిష్టా మహొత్సవాలు ఫిబ్రవరి 1, 2వ తేదీల్లో జరుగుతాయని బుదవారం నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. 1న ఉదయం ప్రారంభోత్సవ ఏర్పాట్లు, సంప్రోక్షణ, హనుమాన్ చాలీసా, ప్రతిష్టా విగ్రహాల గ్రామోత్సవం, సాయంత్రం గణపతి పూజ, పుణ్యహవాచనము, రక్షా బంధనం, మండపారాధన, జలాదవాసము, అగ్నిప్రతిష్ట, మంగళహారతి, 2న ఉదయం ప్రధాన దేవతల ఆవాహనము, గర్తపూజలు, విగ్రహప్రతిష్టలు, బలిహరణ, పుర్ణాహుతి,తదితర కార్యక్ర మాలు జరుగుతాయన్నారు. భక్తులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనా అన్నారు.

## చుంచులూరు ఎస్సీ కాలనీలో విద్యార్థుల నిరసన

**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మర్రిపాడు మండలంలోని చింతలూరు ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు తరగతులకు హాజరు కాకుండా తల్లిదండ్రులతో కలసి బుధవారం పాఠశాల ముందు నిరసన వ్యక్తం చేశారు. అంతేకాకుండా ఉపాధ్యాయులను కూడా విధులకు హాజరుకానివ్వకుండా అడ్డుకున్నారు. ఆ ప్రాథమిక పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న 3, 4, 5 తరగతులను తొలగించడంపై విద్యార్థులు, తల్లిదండ్రులు నిరసన వ్యక్తం చేశారు. పాఠశాలలో ఉన్న 20మంది విద్యార్థులను కిలోమీటర్ దూరంలో మరో పాఠశాలకు మార్చడం దళితులను అవమానించడమే అని నినాదాలు చేశారు. యధాస్థితిలో 3, 4, 5 తరగతుల విద్యార్థులను ఉంచేదాకా ఉపాధ్యాయులను స్కూలుకు రానిచ్చేది లేదు అంటున్న కాలనీవాసులు ఆందోళనకు దిగారు. ఆ తరువాత ఆత్మకూరులోని ఆర్డీవోని కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఆమె సానుకూలంగా స్పందించడంతో కాలనీవాసులు తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.



# సైదాపురం తహసిల్దార్, వీఆర్వోలను సస్పెండ్ చేయాలి

**క్వార్జ్ యాజమాన్యంతో కుమ్మక్కై గిరిజనులను ఇబ్బందులు పెడతారా**



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** గిరిజన యానాది కులస్తుడు యాటగిరి శివయ్య ఆత్మ హత్య ప్రయత్నానికి కారణమైన సైదాపురం తహ సిల్దార్‌తోపాటు కమ్మవారిపల్లికి చెందిన వీఆర్వో ను వెంటనే సస్పెండ్ చేయాలని యానాదుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కల్లూరు పెంచలయ్య డిమాండ్ చేశారు. నెల్లూరు నగరం లోని జిల్లా ప్రభుత్వ ప్రధాన హాస్పిటల్లో చికిత్స పొందుతున్న గిరిజనుడు యాటగిరి శివయ్యను యానాదుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పలువురు నేతలు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సైదాపురం మండలం కమ్మవారిపల్లికి చెందిన యాటగిరి శివయ్య కుటుంబ సభ్యులు గత 16 సంవత్సరాలుగా ప్రభుత్వ భూమిని సాగు చేసుకుంటూ నిమ్మచెట్లు సాగు చేసుకుని జీవనం సాగిస్తున్నారన్నారు. మైనింగ్ అధికారులతో కుమ్మక్కై స్థానిక తహసిల్దారు వీఆర్వోలు గ్రామంలో సాగుచేసు కుంటున్న పలువురిని వదిలేసి కేవలం గిరిజన కుటుంబాన్ని రెవెన్యూ అధికారులు ఇబ్బందులకు గురి చేశారని ఆరోపించారు. యాటగిరి శివయ్య తల్లి రమణమ్మ మాట్లాడుతూ తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో యానాదుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు మానికల మురళి, మహిళా అధ్యక్షురాలు చెంభేటి ఉష నాయకులు తిరువీధి సతీష్ చంద్ర, నాగమణి పొట్లేళ్ల నాగరాజు, శేషయ్య నేతలు తదితరులు పాల్గొన్నారు.

# వీధి దీపాల నిర్వహణను క్రమం తప్పకుండా పర్యవేక్షించండి

**- టిడ్కో ప్రాంగణంలో హెల్ప్ డెస్క్, సచివాలయం, ఆసుపత్రుల ఏర్పాట్లు : కమిషనర్ సూర్య తేజ**



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని స్థానిక 54వ డివిజన్ వెంకటేశ్వరపురం, మసీదు సెంటర్, లక్ష్మీ స్ట్రీట్ ప్రాంతాలలో పర్యటించి, జనార్దన్ రెడ్డి కాలనీ టిడ్కో గృహ సముదాయాల ప్రాంగణాన్ని కమిషనర్ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. టిడ్కో గృహ సముదాయాల ప్రాంగణాలలో మౌలిక వసతులను మెరుగుపరచడంతోపాటు సచివాలయ ఏర్పాటు, హెల్ప్ డెస్క్, అర్బన్ హెల్త్ సెంటర్ ఆసుపత్రులను కూడా ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. స్థానిక సచివాలయాన్ని టిడ్కో ప్రాంగణం లోకి మార్చేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్ సూచించారు. వెంకటేశ్వరపురం గృహ సముదాయాల ప్రాంగణంలో హెల్ప్ డెస్క్ కేంద్రాన్ని నూతనంగా ఏర్పాటు చేసి లబ్ధిదారులకు సంబంధించిన సమాచారాన్ని, ఇతర వివరాలను అందించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గృహ సముదాయాల ప్రాంగణంలో నిరుపయోగంగా ఉన్న అర్బన్ హెల్త్ సెంటర్‌ను ప్రారంభించి అవసరమైన అన్ని వైద్య సేవలను అక్కడే అందించేలా చర్యలు తీసుకుంటున్నామని కమిషనర్ తెలిపారు. డివిజన్ పరిధిలో వీధి కుక్కల నియంత్రణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు. అనంతరం స్థానిక పాత మున్సిపల్ ఆఫీస్ హెడ్ వాటర్ వర్క్స్ కార్యాలయంలోని స్టోర్‌లోని విద్యుత్ విధి దీపాలను కమిషనర్ పరిశీలించారు. నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్లలో విద్యుత్ స్తంభాలకు వీధి దీపాలను అమర్చి వాటి నిర్వహణను క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ చైతన్య, ఇంజనీరింగ్ విభాగం ఈ.ఈ. రహంతు జానీ, హౌసింగ్, ప్లానింగ్, వార్డు సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

# జవహర్ భారతి కళాశాలలో.. అథ్లెటిక్ మీట్ పోటీలు




**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి జవహర్ భారతి కళాశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి అథ్లెటిక్ మీట్ పోటీలు బుధవారం డాక్టర్ డీఆర్ క్రీడా మైదానంలో అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీలకు జవ హర్ భారతి డిగ్రీ కళాశాల క్రీడాకారులు జవహర్ భారతి జూనియర్ కళాశాల క్రీడాకారులు జవహర్ భారతి నర్సింగ్ కళాశాల క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విశ్వదయ రెక్టర్ దొడ్డ వినయ్ కుమార్ రెడ్డి హాజరయ్యారు. అనంతరం క్రీడలను ఉద్దేశించి మాట్లాడుతూ.. క్రీడల్లో గెలుపు, ఓటములు సహజమై అది కాకుండా పాల్గొనడం ఆడడం ముఖ్యమని వారు తెలిపారు. కళాశాల కరస్పాండెంట్ బి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ.. కళాశాల క్రీడలకు పుట్టినిలని క్రీడల్లో రాణించటానికి కళాశాలలో కావలసిన సదుపాయాలు ప్రోత్సాహకాలు ఉన్నాయని తెలిపారు. అలాగే కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.సుబ్రహ్మణ్యం నాయుడు మాట్లాడుతూ.. క్రీడల వలన విద్యార్థుల్లో శారీరిక దృఢత్వం దాని ద్వారా ఆత్మస్థైర్యము, మనోధైరం ఏర్పడతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో జవహర్ భారతి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శామ్యూల్ రాజ్ రాజ్, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్తేరుబ్బులా, జవహర్ భారతి డిగ్రీ కళాశాల స్వయం ఉపాధి కోర్సుల సంచాలకులు డాక్టర్ ఆర్.మాల్యాద్రి అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు డాక్టర్ పి.ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో జయప్రదంగా జరిగాయి.

## ఇందిరమ్మ కాలనీలో అక్రమ కట్టడం తొలగింపు




**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పురపాలక సంఘ పరిధిలోని కమిషనర్ జి.శ్రావణ్ కుమార్ ఆదేశాల మేరకు ఇందిరమ్మ కాలనీ, రైల్వే ట్రాక్, అండ్ రైట్ సైడ్ రేడియో పార్కు, భవాని వీధి, తుఫాన్ నగర్, కొత్త శివాలయం వీధిలో నిర్మిస్తున్న అక్రమ కట్టడాలను గుర్తించి కావలి పురపాలక సంఘ టౌన్ ప్లానింగ్ విభాగ అధిపతి వివేకానంద సిబ్బందితో వాటిని బుధవారం జెసిబి సహాయంతో సిబ్బంది తొలగించారు. అక్రమ కట్టడాలను ఉపేక్షించే లేదని మున్సిపల్ అధికారులు తెలిపారు.

## సూర్య డైరీని ఆవిష్కరించిన తహసిల్దార్



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండల రెవెన్యూ అధికారి లాజరస్ ఆధ్వర్యంలో నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్, డైరీని ఆవిష్కరించడం జరిగింది. సూర్యో దయానికి ముందే ఉదయించే నేటి దినపత్రిక సూర్య భవిష్యత్తులో పత్రికారంగంలో అగ్రస్థాయికి చేరుకోవాలని ఆశించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు రూరల్ రిపోర్టర్ సురేష్ పాల్గొన్నారు.

## బీజేపీ మండల నూతన కార్యవర్గం ఎంపిక



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** స్థానిక బీజేపీ కార్యాలయంలో బుధవారం మండల బీజేపీ అధ్యక్షుడు మోటపోతుల చెన్నయ్య ఆధ్వర్యంలో మండల నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేశారు. ఈ సందర్భంగా మండల గౌరవాధ్యక్షుడిగా చల్లా సుబ్బరత్నం, ఉపాధ్యక్షుడిగా బీ. కార్తీక్, ప్రధాన కార్యదర్శిగా షేక్ ఖాజానాయబ్ రసూల్, కార్యదర్శిగా ఎన్.రాంనరేష్ కోశాధికారిగా శానంపూడి నరసయ్య, ట్రెజరర్గా ఎం. బాలిరెడ్డి, మండల మహిళా అధ్యక్ష రాలిగా సునోమియా, మహిళా ప్రధాన కార్యదర్శిగా ఆవుల సౌందర్యతోపాటు మరో ఎనిమిది మంది కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు ఆవుల రోశయ్యయాదవ్, నెల్లూరు వెంకటస్వామినాయుడు, సయ్యద్ షాజహాన్, దుగ్గయ్య తదితరులు పాల్గొన్నారు.

## అవార్డుగ్రహీతకు సన్మానం



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** విధి నిర్వహణలో విశిష్ట సేవలందించినందుగాను గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకున్న ఎస్ఐ కర్నాటి ఇంద్రసేనారెడ్డిని బుధవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో పోలీసు సిబ్బంది సన్మానించారు. భవిష్యత్తులో ఆయన మరెన్నో అవార్డులు పొందాలని ఆకాంక్షిస్తూ సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ శ్రీనివాసులు, పోలీసు కానిస్టేబుళ్లు అశోక్, ప్రశాంత్, సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

# అతివేగం, మొబైల్, మద్యం సేవించి డ్రైవింగ్ ప్రమాదకరం

**జాతీయ భద్రత మాసోత్సవాల్లో సునీల్ కుమార్ గుప్తా**




**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** అతివేగంతోపాటు మొబైల్‌లో మాట్లాడుతూ.. ప్రయాణం చేయడం అదేవిధంగా మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం చాలా ప్రమాదకరమైన విషయాన్ని తెలుసుకోవాలని ఎస్ఈఐఎల్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్ ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ హెడ్ సునీల్ కుమార్ గుప్తా సూచించారు. బుధవారం ఈ ప్రాజెక్టు ఆధ్వర్యంలో జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు ఘనంగా జరిగినాయి. రోడ్డు నియమాలు పాటిస్తూ సురక్షితమైన డ్రైవింగ్ చేస్తూ జీవితాన్ని కాపాడుకోవాలి అనే అంశంపై అవగాహన కల్పిస్తూ కార్యక్రమం చేశారు. తొలి రోజు ప్రాజెక్ట్ అధికారులు కాంట్రాక్ట్ కార్మికులతో పాటు సిబ్బంది రోడ్డు సేఫ్టీ మార్చ్ నిర్వహించారు. నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయడం వల్ల జరిగే ప్రమాదాలపై అవగాహన కల్పిస్తూ బాధ్యతాయుతమైన అంశాలను తెలియజేశారు. హెచ్ఎస్ఈ సెక్యూరిటీ బృందాలు సంయుక్తంగా ఈ కార్యక్రమం నిర్వహించాయి. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం సందర్భం సందర్భంగా రహదారి భద్రత, జీవితానికి రక్ష అనే నినాదంతో కార్యక్రమాన్ని సాగించారు. రోడ్డు మార్చ్ కీలక భద్రతా సందేశాలతోపాటు అతివేగాన్ని నివారించడం డ్రైవింగ్ చేసేటప్పుడు మొబైల్ ఫోన్‌లను ఉపయోగించడం లేదా సహ ప్రయాణీకులతో సంభాషణల్లో పాల్గొనడం వంటి పరధ్యానాలను తగ్గించడంమద్యం సేవించి డ్రైవ్ చేయడం చాలా ప్రమాదకరమని సమగ్రంగా వివరించారు. ఈ సందర్భంగా ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ హెడ్ మాట్లాడారు. ఎస్ఈఐఎల్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్‌లోఉద్యోగులు, కాంట్రాక్టర్లు, సమాజం యొక్క భద్రతా శ్రేయస్సుకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు పేర్కొన్నారు. రహదారి భద్రత మార్చ్ కార్యక్రమం నిదర్శనంగా చెప్పుకోవచ్చు అన్నారు. బాధ్యతాయుతమైన డ్రైవింగ్ అలవాట్లను ప్రోత్సహించడానికి, రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి ఇది ఎంతగానో దోహద పడుతుందని హెడ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ అన్ని విభాగాల అధికారులు, కాంట్రాక్ట్ కార్మికులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పొట్టెపాలెం గ్రామంలో పశు ఆరోగ్య శిబిరం కార్యక్రమం



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని పొట్టెపాలెం గ్రామంలో పశు ఆరోగ్య శిబిరం కార్యక్రమంలో టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సహకారంతో నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో 50 గోకులం షెడ్లను రైతులకు అందించడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రం అంతటా పశు ఆరోగ్య శిబిరాలు నివహిస్తూ పశువుల ఆరోగ్యానికి, ఉత్పాదకతను పెంచడానికి, వ్యాధులను నియంత్రించడానికి, పశుపోషణ ఖర్చులు తగ్గించడం, ఆర్థిక అండను అందించే మంచి కార్యక్రమాన్ని రైతులందరూ కూడా సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో ఇప్పటికే 36 పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహించి, పశు వైద్యులచే పరీక్షించి పశువులకు వైద్యం అందించారు. పశువులకు అవసరమైన వ్యాధి నిరోధక టీకాలు వేయడం, పశువులకు అవసరమైన ఇలాంటి మంచి కార్యక్రమలును నిర్వహించడం చాలా సంతోషం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఇందుపూరు శ్రీనివాసులురెడ్డి, ఇందుపూరు అచ్యుత్ శంకర్ రెడ్డి, సర్పంచ్ ఉలవపాటి ఏడుకొండలు, ఎంపీటీసి నేరెళ్ళ నారాయణ, క్లస్టర్ ఇన్‌చార్జ్ జలదంకి సుధాకర్, టిడిపి నాయకులు పొన్నాల రామచంద్ర రెడ్డి, కందల శ్రీహరి యాదవ్, సుబ్రహ్మణ్యం, బాలకృష్ణ, పెంచలయ్య, చెన్నారెడ్డి సురేష్ రెడ్డి, ఏటూరి శ్రీనివాసులురెడ్డి, చెన్నారెడ్డి వంశీధర్ రెడ్డి, చెన్నారెడ్డి సునీల్ రెడ్డి, ఫిరోజ్, రియాజ్, పెంచలయ్య, నరసయ్య, జంగం సురేష్, నోసిన సీనయ్య, షేక్ నవాజ్, నోసిన నరసయ్య, జోగి సుధీర్, బోయిన పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

# నిరాశ్రయుల కేంద్రం పునరుద్ధరణ పనులను వెంటనే చేపట్టండి

**- కమిషనర్ సూర్య తేజ**



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలోని పాత మున్సిపల్ కార్యాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసి ఉన్న నిరాశ్రయుల శిబిరాన్ని పూర్తి స్థాయిలో పునరుద్దరించి, రాష్ట్రంలోనే ఆదర్శ కేంద్రంగా తీర్చిదిద్దాలని కమిషనర్ సూర్య తేజ అధికారులను ఆదేశించారు. స్థానిక పాత మున్సిపల్ ఆఫీస్ కార్యాలయంలోని నిరాశ్రయుల శిబిరాన్ని బుధవారం ఆయన సందర్శించి శిబిరంలో ఉన్న వారందరికీ సబ్బు, నూనె, ఇతర కాస్మోటిక్స్, దుప్పట్లు, నూతన వస్త్రాలు, ఇతర నిత్యావసర వస్తువులు అందించారు. అలాగే ప్రతి నెలా క్రమం తప్పకుండా అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జాతీయ పట్టణ జీవనోపాధుల పథకం ఏఆర్‌డీపీడీ నిర్వహణలోని నిరాశ్రయుల ఆశ్రయ కేంద్రం, నెల్లూరు నగరపాలక సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో ప్రతిరోజు 40 మంది నిరాశ్రయులకు అన్న క్యాంటీన్ల ద్వారా ఆహారాన్ని మూడు పూటలా అందిస్తున్నామని కమిషనర్ తెలిపారు. నిరాశ్రయుల కేంద్రం పూర్తిస్థాయిలో పునరుద్ధరించి స్లాబ్ వర్క్, కార్పెంటర్ వర్క్, ఎలక్ట్రికల్, పెయింటింగ్‌లు తదితర అభివృద్ధి పనులన్నీ పూర్తి చేసేంతవరకు నిరాశ్రయులకు వేరే ప్రాంతంలో పునరావాస కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమాల్లో ఏఆర్‌డీపీడీ నిర్వాహకులు దాసరి సుందరం, మదన్ మిశ్రా, నగరపాలక సంస్థ ఎంహెచ్ఓ డాక్టర్ చాణక్య, ఇంజనీరింగ్ విభాగం ఈఈలు రహంతు జాని, శ్రీనివాసరావు, డీఈఈ రఘురాం, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ కాలనీలో గృహాల పునఃప్రారంభం



**ఇందుకూరుపేట, మేజర్‌న్యూస్ :** ఇందుకూరుపేట మండలం కొత్తూరులోని పీఎంఏవై ఎన్టీఆర్ కాలనీలోగల ఆగిన గృహాలను బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు కైలాసంశ్రీనివాసులు రెడ్డిఆధ్వర్యంలోపునః ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ డివి సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

## సబ్సిడీ రుణాల కోసం దరఖాస్తుల ఆహ్వానం



**రాపూరు, మేజర్‌న్యూస్ :** 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబం ధించి ఎస్సీ, ఎస్టీ, బీసీ,కాపు, ఇబిసి, మైనారిటీ వర్గాలకి చెందిన వారు జనవరి 30వ తేది నుండి ఫిబ్రవరి 7వ తేది లోపు ఓబీఎంఎంఎస్ వెబ్‌సైట్ నందు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని రాపూరు ఎంపీడీఓ భవానీ ఒక ప్రకటనలో తెలిపారు. 21 నుండి 50 సంవత్సరాల లోపు వయసు గల వ్యక్తులు అర్హులన్నారు. ఇందుకోసం కులం, ఆదాయం, ధ్రువీకరణ పత్రాలు ఆధార్ కార్డు, రేషన్ కార్డు బ్యాంకు అకౌంట్ ఫోటో తీసుకోని ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. కిరాణా, ఫాన్సీ, గొర్రెలు బర్రెలు జనరిక్ మందుల షాపులు వంటివి ఎంపిక చేస్కోవలేనన్నారు.

## మత్స్య కళాశాల ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాలపై ర్యాలీ




**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** రోడ్డు ప్రమాదాల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు నివారణ అంశంపై ముత్తుకూరు మండల కేంద్రంలోని మత్స్య కళాశాల ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలో పెద్ద ఎత్తున ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పోలీస్ శాఖ ఉన్నతాధికారులు రవి నాయక్, ఎస్ఐ విశ్వనాథరెడ్డి, జిల్లా రోడ్డు రవాణా సంస్థ కార్యాలయం అధికారులు, కళాశాల విద్యార్థులు ఉపాధ్యాయులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని గురించి అధికారులు మాట్లాడారు. ఎంతో విలువైన జీవితాన్ని అతివేగం వల్ల కోల్పోతున్నారని వాహనాలు నడిపే సమయంలో నిదానంగా ఉండాలని అధికారులు సూచించారు. జీవితం చాలా విలువైన విషయాన్ని తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కుటుంబంతోపాటు సమాజ శ్రేయస్సు కూడా ప్రతి వ్యక్తి పాటుపడతాడని అలాంటి సమయంలో ప్రయాణం సురక్షితంగా ఉండాల్సిన బాధ్యత కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

## మండల సర్వసభ్య సమావేశం నేడే

**దుత్తలూరు, మేజర్‌న్యూస్ :** దుత్తలూరు మండల పరిషత్ కార్యాలయంలో గురు వారం మండల సాధారణ సర్వసభ్య సమావేశం జరుగుతుందని ఎంపీడీఓ మీసాల వెంకటేశ్వర్లు తెలిపారు. ఎంపీపీ చేజర్ల జయంతరెడ్డి ఆధ్యక్షతన జరుగు ఈ సమావేశంకు మండలంలోని అన్ని శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు తప్పక హాజరు కావాలని ఎంపీడీఓ మీసాల వెంకటేశ్వర్లు తెలిపారు.

## ఆర్టీసీ బస్సు ఢీకొని వృద్ధునికి గాయాలు

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** స్థానిక పంచాయతీ బస్టాండ్ సెంటర్లోని నాలుకాళ్ల మండపం వద్ద బుధవారం ఆర్టీసీ బస్సు ఢీకొని మండలంలోని గానుగపెంటపల్లి గ్రామానికి చెందిన జీ.రామిరెడ్డికి స్వల్ప గాయాలయ్యాయి. పని నిమిత్తం బస్టాండ్ నుంచి మెయిన్ బజార్‌కు రామిరెడ్డి వెళుతుండగా ఆర్టీసీ డిపో నుంచి బస్టాండు కు వస్తున్న బస్సు ప్రమాదవశాత్తు అతన్ని ఢీకొంది. ఈ ప్రమాదంలో అతనికి స్వల్ప గాయాలయ్యాయి. స్థానికులు అతన్ని ఆటోలో చికిత్స నిమిత్తం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

# ప్రతిభా విద్యార్థులకు అభినందనసభ



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులోని ప్రగతి ఇంగ్లీష్‌మీడియం ఉన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు ఇటీవల జరిగిన టాలెంట్‌టెస్ట్‌లో అత్యంత ప్రతిభ చూపి మండల, జిల్లా స్థాయి బహుమతులను కైవసం చేసుకోగా వారికి బుధవారం స్కూల్లో కరస్పాండెంట్ ఎస్.రామ్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక అభినందనసభ నిర్వహించారు. నియోజకవర్గస్థాయిలో బివిఎస్‌ఆర్ జూనియర్ కాలేజిలో నిర్వహించిన ఎంఎంటిఎస్‌యి పరిక్షలో ప్రగతిస్కూల్ విద్యార్థి కె.ప్రవీణ్ ద్వితీయస్తానం పొంది సిఐ గంగాధర్‌చేతుల మీదుగా 2వేలరూపాయల నగదు, మెమొంటో, మెడల్ సాధించాడు. గుంటూరులో జిల్లా స్థాయిలో జరిగిన స్పెల్‌బి పరిక్షలో ప్రగతిస్కూల్ విద్యార్థిని షేక్ జువేరియా తృతియస్తానాన్ని సాధించి మెమొంటో, మెడల్ సాధించింది. వారు చూపిన ప్రతిభను అభినందించేలా ప్రత్యేక సభ నిర్వహించారు. విద్యార్థులను అభినందించి భవిష్యత్తులో మరింతగా ప్రతిభ చూపి రాష్ట్రస్థాయి బహుమతులు కూడా సాధించాలని రామ్మోహన్‌రెడ్డి ఆకాంక్షించారు. తమ విద్యార్థులు నియోజకవర్గ, జిల్లా స్థాయిలో ప్రతిభ చూపడం తమకెంతో సంతోషదాయకంగా ఉందని ఆయన పేర్కొన్నారు. ఫిబ్రవరి4న జరుగనున్న టెస్ట్‌లో కూడా ర్యాంక్ సాధించగలరని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ అమరావతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదరహితసమాజం అందరి లక్ష్యం కావాలి : ఎంవీఐ




**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ప్రమాదరహితసమాజం అందరి లక్ష్యం కావాలని ఆత్మకూరు మోటర్ వెహికల్ ఇన్స్‌పెక్టర్ ఎం.రాములు పేర్కొన్నారు. బుధవారం రోడ్డుభద్రతా మాసోత్సవాల్లో భాగంగా మండల కేంద్రమైన సంగంలోని పిహెచ్‌సిలో ప్రత్యేక సదస్సు నిర్వహించారు. అందరూ సురక్షితప్రయాణాలు సాగించాలని, ప్రమాదరహిత సమాజం సాగాలని, అందుకు ప్రధానంగా జాగ్రత్తలు పాటించాల్సింది వాహనాల డ్రైవర్లేనని ఆయన పేర్కొన్నారు. వాహనాలు నడిపేవారు మానసికప్రశాంతతో వాహనాలు నడపాలని, సెల్‌ఫోన్లు మాట్లాడుతూ.. మద్యం సేవించి డ్రైవింగ్ చేయరాదని, మితిమీరిన వేగం అనర్ధదాయకమని, అధికంగా ప్రయాణీకులను, విద్యార్థులను వాహనాల్లో ఎక్కించుకోరాదని, మానసిక వత్తిడికి గురికారాదని, వ్యక్తిగత సమస్యలను గురించి డ్రైవింగ్‌చేసే సమయంలో ఆలోచించరాదని ఆయన సూచించారు. లైసెన్సులు లేకుండా వాహనాలు నడపరాదని, మైనర్‌లు వాహనాలు నడపరాదని కూడా రాములు సూచించారు. ద్విచక్రవాహనకారులు హెల్మెట్లను తప్పకుండా ధరించాలని ఆయన సూచించారు. ఏదేని ప్రమాదాలు జరిగిన సమయంలో డ్రైవర్లు వాహనాలను విడిచి పారిపోరాదని, ప్రమాదంలో గాయపడిన వారిని హాస్పిటల్‌కు తరలించాలని, లేదా 108 వాహనానికి సమాచారం ఇవ్వాలని, అలాచేసేవారికి ప్రోత్సాహకబహుతులుంటాయని పేర్కొన్నారు. లైసెన్సులులేని వారు వాహనాలు నడిపితే వారితోపాటు వాహనాల యజమానులపై కూడా కేసులుంటాయని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో తహశిల్దారు సోమ్లానాయక్, పలువురు ఉద్యోగులు, ఇబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మెప్మా మార్కెటింగ్ కేంద్రాన్ని అందరూ వినియోగంచుకోవాలి




**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** మెప్మా ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాల మహిళలు తయారుచేసి విక్రయానికి పెట్టిన అర్బన్‌మార్కెటింగ్ కేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, వారిని ప్రోత్సహించాలని, వారి స్వయంఉపాధికి సహకరించాలని ఆత్మకూరు మున్సిపల్ కమీషనర్ గంగాప్రసాద్ కోరారు. బుధవారం పట్టణంలోని అన్నాక్యాంటిన్‌సమీపంలో మెప్మా టిఎంసి జి.మాధవి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అర్బన్‌మార్కెటింగ్ కేంద్రాన్ని కమీషనర్ గంగాప్రసాద్, మున్సిపల్ మాజీ వైస్‌చైర్మెన్, పట్టణ తెలుగుదేశం అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డిలు ప్రారంభించారు. స్వయంసహాయక సంఘాల మహిళలు స్వయంగా తయారుచేసిన వివిద రకాల బ్యాగులు, రెడిమేడ్ దుస్తులు, ఊరగాయలు, వివిదరకాల తినుబండారాలను ఈ మార్కెటింగ్ కేంద్రంలో విక్రయానికి ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ మెప్మా ఆధ్వర్యంలో స్వయంసహాయకసంఘాల మహిళలు తయారుచేసిన వస్తువులను నెలకు 2రోజులు వంతున విక్రయానికి ఉంచుతున్నారన్నారు. కాగా ఈ మార్కెటింగ్ కేంద్రాన్ని ప్రతినిత్యం నిర్వహించేలా తమకు స్థలం కేటాయించాలని మెప్మా టిఎంసి మాధవి కోరిందని, ఆమేరకు మున్సిపల్ కార్యాలయం ముంగట కేటాయించేలా రానున్న కౌన్సిల్ సమావేశంలో చర్చించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మహిళలు తయారుచేసి సరసమైన ధరలకు విక్రయిస్తున్నారని, అందరూ వాటిని కొనుగోలు చేసి ఆ మహిళల ఉపాధికి దోహదపడాలని కమీషనర్ కోరారు. పట్టణ తెలుగుదేశం అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి ప్రసంగిస్తూ స్వయంసహాయకసంఘాల మహిళలు స్వతహాగా తమ మేధస్సుతో తయారుచేస్తున్న వస్తువులను విఉకయించుకునేలా మార్కెటింగ్ కేంద్రం ఏర్పాటు సంతోషదాయకమని, వారు నిరంతరం ఈ కేంద్రాన్ని కొనసాగించుకునేందుకు తమవంతుగా కృషిచేస్తామని పేర్కొన్నారు. మహిళలు స్వయంఉపాధికోసం ఈ విధంగా ప్రత్యేకతరహా వస్తువులను రూపొందించి మార్కెటింగ్ చేయడం శుభపరిణామమని, అందుకు తమవంతుగా సంపూర్ణసహకారమందిస్తామని కూడా చంద్రారెడ్డి పేర్కొన్నారు. మెప్మా టిఎంసి మాధవి మాట్లాడుతూ పట్టణ సమాఖ్యలోని వివిద ప్రాంతాల మహిళలు స్వయం ఉపాధికోసం బ్యాంకుల ద్వారా రుణసౌకర్యం కల్పించామని, దాంతో వారు తమ ఇళ్ళవద్దనే కుటీరపరిశ్రమలాగా వివిద రకాల వస్తువులను తయారు చేస్తున్నారన్నారు. వాటిని విక్రయించేందుకు మార్కెటింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామని, ప్రతినిత్యం ఈ కేంద్రం కొనసాగించేలా ప్రయత్నిస్తామని మాధవి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు వివిద రకాల వస్తువులను కొనుగోలు చేయగా మెప్మా ఆర్‌పిలు, స్వయంసహాయక సంఘాల మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## అన్నాక్యాంటిన్‌ను పరిశీలించిన కమీషనర్



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలోని అన్నాక్యాంటిన్‌ను బుధవారం మున్సిపల్ కమీషనర్ సి.గంగాప్రసాద్ పరివీలించారు. అందరితోపాటు ఆయన కూడా అక్కడే భోజనం చేసి నాణ్యత,రుచులను పరిశీలించారు. అక్కడ భోజనంచేసేవారితో మాట్లాడారు. భోజనం ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. భోజనం నాణ్యతగా, రుచికరంగా ఉందని, కేవలం 5రూపాయలకే తమ కడుపు నిండుతుందని, ఆకలి తీర్చుకుంటున్నామని వారు కమీషనర్‌కు వివరించారు. ఇదేవిధంగా భోజన నాణ్యత కొనసాగించాలని ఆయన నిర్వాహకులకు సూచించారు.

## ఉత్తమ సేవ పురస్కార గ్రహీతకి సన్మానం



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** పొదలకూరు మండలంలో హార్టికల్చర్ ఆఫీసర్‌గా పని చేస్తున్న ఈ.ఆనంద్‌ను కార్యాలయ ఉద్యోగులు, మిత్రులు బుధవారం ఘనంగా సత్కరించారు. 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టరు మీదుగా ఉత్తమ సేవా పురస్కారం అందుకున్న హార్టికల్చర్ ఆఫీసర్‌ను శాలువా, పూలమాలతో సత్కరించి, ఉద్యోగులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కండే పవన్, ఉడతా మురళీకృష్ణ, బిల్లు కళ్యాణ్ పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ సంఘం యువజన విభాగం అధ్యక్షుడుగా మద్దులూరు సుభాష్ యాదవ్



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** బీసీ సంక్షేమ సంఘం అనుబంధ సంఘమైన రాష్ట్ర యువజన విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నెల్లూరు జిల్లా మద్దులూరు సుభాష్ యాదవ్‌ను నియమించారు. ఈ మేరకు బీసీ సంక్షేమ సంఘం వ్యవస్థాపకులు రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా సుభాష్ యాదవ్ మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా బీసీ యువజన విభాగాన్ని బలోపేతం చేసేందుకు తన వంతుగా కృషి చేస్తానని పేర్కొన్నారు. తనపై నమ్మకం ఉంచి తనకు పదవి వచ్చేందుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

## వృద్ధులు, వికలాంగులకు ట్రస్ట్ పెన్షన్లు పంపిణీ



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మండలం నల్లపురెడ్డిపల్లికి చెందిన కరవళ్ళ వరదారెడ్డిట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం 30మంది వృద్ధులు, వికలాంగులకు ఏడాదికిగాను 1200రూపాయల పెన్షన్‌ను స్థానిక సీఐ జి.గంగాధర్ చేతులమీదుగా పంపిణీ చేశారు. ట్రస్ట్ నిర్వాహకులు కరవళ్ళ రవీంద్రారెడ్డి ఆధ్వర్యంలో అనాదిగా వృద్ధులు, వికలాంగులకు నెలకు 100రూపాయల వంతున పెన్షన్ ఇవ్వడం ఆనవాయితీగా సాగిస్తున్నారు. ఈదపాకూడా 30మందికి పెన్షన్లతోపాటు 15మంది విద్యార్థులకు ప్రోత్సహక బహుమతులుగా 1000రూపాయల వంతున నగదును అందజేశారు. రెజ్లింగ్‌లో రాష్ట్రస్థాయి ప్రతిభ కనబరిచిన అంద్రా అర్చనకు 10వేల రూపాయల నగదును సీఐ ద్వారా అందజేశారు. ఆత్మకూరు శివార్లలోని భగవాన్ శ్రీవెంకయ్యస్వామి ఆశ్రమంవద్ద జరిగిన ఈకార్యక్రమంలో సోమవరపు యానాదిరెడ్డి, ఎం.చెంచురత్నం, కొల్లా కృష్ణయ్యనాయుడు, హెచ్.హరికృష్ణ, రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## అవార్డుగ్రహీతకు అభినందన సన్మానం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** గణతంత్ర్యదినోత్సవం సందర్భంగా ఉత్తమ అవార్డు అందుకున్న ఆత్మకూరు మండలపరిషత్ కార్యాలయ పాలనాధికారి కె.శ్రీనివాసరావును బుధవారం ఎంపీపీ, ఎండీఓ తదితరులు ఘనంగా సన్మానించి అబినందించారు. స్తానిక మండల పరిషత్ కార్యాలయంలో శ్రీనివాసరావును మండలాధ్యక్షుడు కేతా వేణుగోపాల్‌రెడ్డి, ఎంపిడివో పి.ఐజాక్‌ప్రవీణ్‌లు వాలువాలు, పుష్పగుచ్చాలతో ఘనంగా సన్మానించి అబినందనలు తెలిపారు. భవిష్యత్తులో ఆయన మరిన్ని అవార్డులు పొందాలని వారు ఆకాంక్షించారు. కార్యక్రమంలో మండల విస్తరణాధికారి డేవిడ్, మండలపరిషత్ కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత క్యాన్సర్ నిర్ధారణ కార్యక్రమం




**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మండలం బోగోలు మేజర్ పంచాయతీలోని శ్రీ షిరిడి సాయిబాబా మందిర ఆవరణలో బుధవారం బచ్చు అమర చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కృష్ణ కుమార్, స్థానిక డాక్టర్ల ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ నిర్ధారణ అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఒంగోలుకు చెందిన హెచ్‌సిజిఎంఎన్ఆర్ ప్రముఖ క్యాన్సర్ హాస్పిటల్ వైద్యులు ప్రజలకు క్యాన్సర్ పై అవగాహన కల్పించి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. క్యాన్సర్‌ను తొలిదశలోనే గుర్తిస్తే 95శాతం జీవితకాలం ఉండగలరని, డాక్టర్ ఆళ్ల దీప్తి అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ.. క్యాన్సర్‌ను నిర్ధారించే 3వేల రూపాయల పరీక్షలను ఉచితంగా నిర్వహించామని తెలిపారు. పేషెంట్స్ 120 మంది రోగులను పరీక్షించగా వీరిలో క్యాన్సర్ నిర్ధారణ కోసం 16 మంది. టెస్టింగ్లకు 20 మందికి అవసరమని నిర్ధారించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక డాక్టర్లు ఆనందసాగర్, కొర్ర చంద్రశేఖర్, వాసు బాబు, రఫీ, అమర బచ్చు చారిటబుల్ ట్రస్ట్ సభ్యురాలు వెంకన్న, తోటపల్లి సాగర్, శ్రీనివాసులు, మధు, ఐశ్వర్య, బిట్రగుంట వాకర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు నూకసాని శ్రీనివాసులు, సత్యనారాయణ, ల్యాబ్ టెక్నీషియన్ పులిందల సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసమస్యలపరిష్కారానికి ప్రత్యేక కృషి






**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ప్రజాసమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా కృషిచేస్తామని, అభివృద్ధికి ప్రాదాన్యత ఇస్తామని ఆత్మకూరు మండలాధ్యక్షుడు, జిల్లా మండలాధ్యక్షుల సంఘ అధ్యక్షుడు కేతా వేణుగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం స్థానిక మండలపరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపిడివో పి.ఐజాక్‌ప్రవీణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి వేణుగోపాల్‌రెడ్డి అధ్యక్షత వహించారు. తొలుత శాఖల వారీగా వైద్య,ఆరోగ్య, ఆర్‌డబ్ల్యుఎస్, పంచాయతీరాజ్, ఇరిగేషన్, ఐసిడిఎస్, వ్యవసాయ, ఉపాధిహామీపథకం, రెవిన్యూ, వెలుగు అధికారులు తమ శాఖల ఆధ్వర్యంలో అమలవుతున్న పథకాలు, కార్యక్రమాలను గురించి వివరించారు. ఆయా శాఖల పరంగా ఏదేని సమస్యలున్నాయా అని మండలాధ్యక్షుడు ఎంపిటిసి మెంబర్లు, సర్పంచ్‌లనడిగి తెలుసుకొని అధికారులతో సమీక్షించారు. ఈసందర్భంగా మండలాధ్యక్షుడు వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రజాప్రతినిధులు గ్రామాల్లో సమస్యలు, అభివృద్ధి పట్ల స్పందించాలని, అవసరాలను, సమస్యలను అధికారుల దృష్టికి తేవాలని, మండలమీట్‌లో తమవంతు బాధ్యతగా సమస్యలను తెలియజేయాలని సూచించారు. గ్రామీణప్రాంతాల్లో సమస్యలను తమ దృష్టికి తెస్తే తనవంతుగా మండలస్థాయిలో అధికారులతో మాట్లాడి పరిష్కారానికి ప్రత్యేకంగా కృషిచేస్తానని, ఈస్థాయిలో సాధ్యంకాని సమస్యలను రాష్ట్ర దేవాదాయశాఖా మంత్రివర్యులు ఆనం రామనారాయణరెడ్డి దృష్టికి తీసుకెళ్ళి పరిష్కారానికి కృషిచేస్తానన్నారు. నిత్యం తాను ప్రజాప్రతినిధులకు అందుబాటులో ఉంటానని ఆయన పేర్కొన్నారు. మండలంలోని గ్రామాల్లో అభివృద్ధికి అధికప్రాధాన్యతనిచ్చి ప్రయత్నిస్తామని వేణుగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. అభివృద్ధి, సమస్యల పరిష్కారానికి అధికారులు సహకరించాలని, గ్రామాల్లో అధికారులకు ప్రజాప్రతినిధులు సహకారమివ్వాలని ఎంపిపి కోరారు. ఎంపిడివో ఐజాక్‌ప్రవీణ్ మాట్లాడుతూ.. గ్రామాల్లో ఉపాధిహామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని, విరివిగా ఇంకుడు గుంటలు త్రవ్వేలా చూడాలని, సాలిడ్‌వేస్ట్ మేనేజ్‌మెంట్ కార్యక్రమంలో నిర్మించిన డంపింగ్‌యార్డులను వినియోగంలోకి తేవాలని, చెత్తను సేకరించి వర్మికంపోస్టు తయారీకి సర్పంచ్‌లు, ఎంపిటిసి మెంబర్లు సహకరించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ఉపమండలాధ్యక్షులు ఉద్దాల పెంచలరావు, కంభంశెట్టి ప్రమీల, ఉపాధిహామీపథకం ఏపివో ఎం.శిరీషా, మండల విస్తరణాధికారి డేవిడ్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు ఎం.రత్నమ్మ, ఎన్.కేశవనారాయణమ్మ, ఎన్.నాగేశ్వరి, పంచాయతీరాజ్ ఏఈ షేక్ ఖాదర్‌మస్తాన్, హౌసింగ్ ఏఈ శరత్‌చంద్ర, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ సుదర్శన్, ఇరిగేషన్ ఏఈలు నాగేశ్వరరావు, రవికుమార్‌రెడ్డి, రెవిన్యూ ఇన్స్‌పెక్టర్ ఎస్.కొండయ్య, మండల వ్యవసాయాధికారి కె.కిషోర్‌బాబు, ఎంపిటిసి మెంబర్లు పెమ్మసాని వేణమ్మ, గడ్డం సుచిత్ర, సర్పంచ్‌లు పి.చంద్రశేఖర్, చెలికాం మాహరిబాబు, పూనుగుంట రేవతి, సూరం ప్రసాద్‌రెడ్డి, ఇప్పగుంట పెంచలయ్య, రావిళ్ళ వెంకటేశ్వర్లు, మాలెపాటి సతీష్‌నాయుడు, కుమారి, మాముడూరు నరశింహులు, తదితరులు పాల్గొన్నారు.

# దేపూరులో పశుఆరోగ్య శిబిరం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మండలం దేపూరులో బుధవారం పశుఆరోగ్య శిబిరాన్ని స్తానిక ప్రాంతీయ పశువైద్యశాల సహాయసంచాలకులు డాక్టర్ ఎస్.జయచంద్ర ఏర్పాటు చేయగా సర్పంచ్ రావిళ్ల వెంకటేశ్వర్లు, తెలుగుదేశం నాయకుడు తూమాటి తిరుపతినాయుడులు ప్రారంభించారు. డాక్టర్ జయచంద్ర పశువులకు వైద్యపరిక్షలు నిర్వహించి మందులు అందజేశారు. గొర్రెలు, మేకలు, లేగదూడలు, గేదెలకు నట్టలనివారణ మందు అందించారు. గర్భకోశవ్యాధుల పవువులను పరిక్షించారు. ప్రభుత్వ పథకాలైన గోకులాలు, పశుగ్రాసాలపెంపకం, సామూహిక వ్యాధినిరోధకటీకాలు తదితరాలను గురించి ఆయన రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది, గ్రామ రైతులు, పశువుల యజమానులు తదితరులు పాల్గొన్నారు.

## 9వ తరగతి విద్యార్థిని దుర్గ ఆత్మహత్య



**ఇందుకూరుపేట, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా ఇందుకూరుపేట మండలం జగతిపేట గ్రామపంచాయతీ పరిధిలోని ఆదిమ్మసత్రం నందుగల జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి విద్యను అభ్యసిస్తున్న విద్యార్థిని దుర్గ తన ఇంట్లోని, బాత్ రూమ్‌లో ఉరేసుకొని మృతి చెందినట్లు మృతురాలు తల్లి లావణ్య తెలిపారు. విషయం తెలుసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. అయితే మృతురాలు దుర్గ ట్యూషన్ కొరకు నెల్లూరు రూరల్ మండలం 1వ డివిజన్ నారాయణ రెడ్డి పేటలోని సురేష్ ట్యూషన్‌కు పోతున్నట్లు సమాచారం. విద్యార్థి చదువుతున్న పాఠశాలలో ఎటువంటి సమస్యలేదని తెలుస్తుంది. ట్యూషన్‌లో కానీ, ట్యూషన్‌కు పోవు రాకపోకల్లో కానీ విద్యార్థినికి ఏదైనా తీవ్రమైన సమస్యలు ఎదురై ఉండవచ్చని స్థానికుల సమాచారంగా తెలుస్తోంది. పూర్తి వివరాలు పోలీసు విచారణలో తేలాల్సి ఉంది. దుర్గ మృతదేహాన్ని పంచనామ నిమిత్యం జిల్లా ప్రభుత్వ హాస్పిటల్‌కి తరలించినట్లు తెలిపారు.

## నేలటూరులో పొలం పిలుస్తుంది




**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని నేలటూరు గ్రామంలో బుధవారం వ్యవసాయ అధికారి ఆంజనేయులు నాయక్ పొలంపిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొదట ఆయన గ్రామ సభ పెట్టి ప్రస్తుతం పండిస్తున్న వరి, మొక్కజొన్న యొక్క పంటల యాజమాన్య పద్ధతులు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయన వరి, మొక్కజొన్న పంటలలో ఎరువులు, నీటి, కలుపు, సస్యరక్షణ యాజమాన్యం పద్ధతుల గురించి వివరించారు. అనంతరం మొక్కజొన్న, వరి పంటలను క్షేత్రస్థాయిలో పరీక్షించి కత్తెర పురుగు నివారణకై ఇమామెక్టిన్ బెంజోయేట్ పిచికారి చేసుకోవాలని సూచించారు. కత్తెర పురుగుని రైతులు ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాబార్డ్ డీఎం, ఎన్జీవోస్ ఆర్గనైజర్ నాగలక్ష్మి, ఎఫ్‌పిఓసీఓ సురేష్, ఏఈఓ వినోద్ పాల్గొన్నారు.

## కోళ్ల మిట్టలో పొలం పిలుస్తుంది కార్యక్రమం



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో బుధవారం పంటపాలెం గ్రామపంచాయతీ కోళ్లమిట్ట గ్రామం నందు పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆత్మ పిడి శివన్నారాయణ, కెవికె కోఆర్డినేటర్ శివజ్యోతి, కెవికె శాస్త్రవేత్త కిరణ్ కుమార్, మండల వ్యవసాయ శాఖ ఏవో జోత్స్న రాణి, సహాయకులతోపాటు రైతులు హాజరయ్యారు. వేరుశనగ పంట పొలాలను పరిశీలన చేశారు. వేరుశనగ పంటలో ముఖ్యంగా విత్తన శుద్ధి అవసరమని అధికారులు తెలియజేశారు. వేరుశెనగ ఒక కేజీ విత్తనానికి 3 గ్రాముల మ్యాంకొజబ్. 8గ్రాముల ట్రైకోడెర్మావిరిడేతో విత్తన శుద్ధి చేసుకుని తదుపరి నాటుకోవడం మూలంగా నేల ద్వారా సంక్రమించు అన్ని రకాలైనటువంటి తెగుళ్లను నియంత్రించుకోవచ్చునన్నారు. కార్యక్రమంలో రైతులతో పాటు వ్యవసాయ సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రచార అర్బటాలకే పరిమితమైన గత పాలకులు

## ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి



**నెల్లూరు టౌన్, మేజర్‌న్యూస్ :** గత పాలకులు పనులు చేయకుండా ప్రచార ఆర్భాటాలకే పరిమితమయ్యారని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి విమర్శించారు. బుధవారం 28వ డివిజన్ పరిధిలోని 110లక్షల రూపాయల ఏపీఐఐసీ ఐలా నిధులతో నిర్మిస్తున్న ఇంటర్నల్ బిటీ రోడ్డు, 26వ డివిజన్ వుడ్ కాంప్లెక్స్ వద్ద 150లక్షల రూపాయలతో నిర్మిస్తున్న కాలువలకు టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి బుధవారం శంకుస్థాపన చేశారు. గత పాలకులు ప్రచార అర్బటాలతో టెంకాయలు కొట్టి పనులు ప్రారంభించలేదని అందుకే వారిని ప్రజలు ఎన్నికలో దూరం పెట్టారని ఎమ్మెల్యే కోటంరెడ్డి అన్నారు. తాను అలా కాదని టెంకాయ కొట్టి శంకుస్థాపన చేశాను, అంటే ఆ పనులు పూర్తి చేయడం జరుగుతుందన్నారు. నెల్లూరు రూరల్‌లో పంచాయతీరాజ్, కార్పొరేషన్, పబ్లిక్ హెల్త్, ఇరిగేషన్, అభివృద్ధి పనులు ఒక జాతర లాగా జరుగుతున్నాయని ఎమ్మెల్యే అన్నారు. గత ప్రభుత్వంలో నిలిచిపోయిన భూగర్భ డ్రైనేజీ, తాగునీటి పథకం పనులు కూడా శరవేగంగా జరుగుతున్నాయన్నారు. కరెంట్ సమస్య కూడా లేకుండా ఒక ప్రణాళికగా చేస్తున్నామన్నారు. నెల్లూరు రూరల్ లోని సౌత్ మోపూరు అభివృద్ధికి కోటి రూపాయలు నిధులు కేటాయించడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో కక్ష సాధింపులు, రాజకీయ వేధింపులు ఉండవన్నారు. ఎన్నికలు ఉన్నా లేకున్నా నిరంతరం తాను ప్రజల్లో ఉండడం ఇష్టం అన్నారు. అభివృద్ధే ధ్యేయంగా నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో ముందుకు సాగుతున్నానని ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. అభివృద్ధి చేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ప్రజల ఆశీస్సులు అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీఐఐసీ ఐలా కమిషనర్ వై.బ్రహ్మయ్య, డిప్యూటీ జోనల్ మేనేజర్ ఎన్‌వి శేఖర్ రెడ్డి, 28 డివిజన్ కార్పొరేటర్ చెక్క అహల్య, డివిజన్ ఇన్‌చార్జ్ చక్కా సునీల్, మాజీ కార్పొరేటర్ మల్లీ బోయిన వెంకటేశ్వర యాదవ్, తదితరులు పాల్గొన్నారు.




సూర్య

# విలేకర్లు కావలెను

తెలుగు పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న నేటి దినపత్రిక సూర్య నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.

కావలసిన సెంటర్లు

నెల్లూరు జిల్లాలోని బుచ్చిరెడ్డిపాళెం, సంగం, కొడవలూరు, వెంకటాచలం,మనుబోలు, అల్లూరు, దగదర్తి, వింజమూరు దుత్తలూరు. నెల్లూరు పట్టణంలో దర్గామిట్ట, స్టోన్‌హౌస్‌పేట, వేదాయపాళెం, బాలాజీ నగర్‌లలో విలేకర్లు కావలెను.

మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.

నేటి దినపత్రిక సూర్య కార్యాలయం
మిలటరీ కాలనీ, రోడ్ నెం.1,ఎల్ఐసి & సిఐడి ఆఫీసు ఎదురుగా,
కొండాయపాలెం గేట్ సెంటర్, నెల్లూరు

9000118811, 9963827227


# శాంతిభద్రతల విషయంలో రాజీలేదు

## సీసీ కెమెరాలు ప్రారంభించిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు






**కందుకూరు, మేజర్‌న్యూస్ :** కందుకూరు పట్టణ శాంతి భద్రత విషయంలో ఎట్టి పరిస్థితుల్లో రాజీ పడటం జరగదని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. కందుకూరు పట్టణంలో బుధవారం స్థానిక పోస్ట్ ఆఫీస్ సెంటర్, పట్టణంలోని 43 ప్రాంతాల్లో సుమారు 10లక్షల రూపాయల వ్యయంతో ఏర్పాటుచేసిన సీసీ కెమెరాలు కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ.. కందుకూరు పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా వ్యాపార స్థావరాలు, ముఖ్యమైన మార్గాలు, మరియు జనసంచారం అధికంగా ఉండే ప్రాంతాలలో సీసీ కెమెరాల ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ప్రకటించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువ నాయకులు నారా లోకేష్, ప్రజల భద్రతపై ప్రత్యేక చొరవ తీసుకున్నారని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో అనేక అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకున్నాయి. మాచర్లలో జరిగిన సంఘటనలు ప్రజలను భయభ్రాంతులకు గురిచేశాయి. అయితే కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత ఇలాంటి పొరపాట్లు జరగకుండా, ప్రజలంతా ధైర్యంగా, ప్రశాంతంగా జీవించేందుకు అవసరమైన అన్ని చర్యలను తీసుకుందని తెలిపారు. పట్టణంలోని ముఖ్యమైన వ్యాపార ప్రాంతాల్లో అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఉండేందుకు సీసీ కెమెరాల ఏర్పాటు కీలకమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. వ్యాపారవేత్తలు, సామాన్య ప్రజలు భయపడకుండా ఉండేందుకు పోలీస్ శాఖతో కలిసి సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉంది. ఈ చర్య వల్ల దొంగతనాలు, అసాంఘిక కార్యకలాపాలు తగ్గుతాయి. సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం ద్వారా నేరస్తులు భయపడే వాతావరణం ఏర్పడుతుందని పేర్కొన్నారు. ఈ సీసీ కెమెరాల ఏర్పాటులో వ్యాపార వర్గాల నుండి విశేషమైన స్పందన లభించిందని ఎమ్మెల్యే తెలిపారు. పట్టణంలోని వ్యాపారస్తులు, హోటల్ యజమానులు, గోల్డ్ షాప్ ఓనర్లు కలిసి తమవంతుగా సీసీ కెమెరా ఏర్పాటుకు నిధులు అందించారని వారందరికీ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజల సహకారంతోనే సమాజ భద్రతను కాపాడగలమని ఎమ్మెల్యే తెలిపారు. పోలీసు శాఖ ఇలాంటి భద్రతా చర్యలకు మరింత కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. శాంతిభద్రతల విషయంలో ఎక్కడా రాజీ పడేది లేదు. ప్రజలు ఎవరూ భయపడాల్సిన అవసరం లేదు. తప్పు చేసిన వారు శిక్షించబడతారు. పోలీసుల సహాయంతో, వ్యాపార వర్గాల సహకారంతో, పట్టణంలో సీసీ కెమెరా వ్యవస్థను మరింత బలోపేతం ఎమ్మెల్యే తెలియజేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ.. పట్టణంలో సీసీ కెమెరా ఏర్పాటులో ఎమ్మెల్యే తీసుకున్న చొరవ వల్లే పట్టణంలో త్వరగా ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు. గతంలో పట్టణంలో వ్యాపారస్తులతో ఏర్పాటు చేసిన సమావేశంలో సీసీ కెమెరాలు తన వంతుగా 1లక్ష రూపాయల సహాయాన్ని ఎమ్మెల్యే అందజేయడం జరిగిందని తెలియజేశారు. పట్టణంలోని వ్యాపారస్తులు అందరూ కూడా సీసీ కెమెరాలు ఏర్పాటుకు తమ వంతుగా సహాయాన్ని అందించారని వారందరికీ పోలీస్ శాఖ తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా పోలీస్ శాఖ సీసీ కెమెరాల ఏర్పాటు కృషి చేసిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుని డీఎస్పీ శాలువాతో ఘనంగా సత్కరించారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన దాతలు అందరిని ఎమ్మెల్యే సత్కరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ వెంకటేశ్వర్లు, గుడ్లూరు సీఐ మంగారావు, పట్టణ ఎస్ఐ సాంబశివరావు పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు మండల పార్టీ అధ్యక్షులు నార్నె రోశయ్య, పార్టీ నాయకులు వ్యాపారస్తులు పాల్గొన్నారు.




## పారదర్శకంగా వీధి వ్యాపారుల ఇంటర్వ్యూలు

### - అదనపు కమిషనర్ నందన్



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని జాఫర్ సాహెబ్ కాలువ నుండి మైపాడు గేటు వరకు తాత్కాలికంగా ఏర్పాటు చేయు షాపులకు దరఖాస్తులు చేసుకొన్న వీధి వ్యాపారులకు టౌన్ వెండింగ్ కమిటీ ఆధ్వర్యంలో పారదర్శకంగా ఇంటర్వ్యూలను నిర్వహిస్తున్నామని అదనపు కమిషనర్ నందన్ తెలియజేశారు. నెల్లూరు మునిసిపల్ కార్పొరేషన్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో బుధవారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న అదనపు కమిషనర్ మాట్లాడుతూ.. ఇంటర్వ్యూలను 30, 31 ఈనెల తేదీలలో అనగా రేపు, ఎల్లుండి కూడా టౌన్ వెండింగ్ కమిటీ సభ్యులు నిర్వహిస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టౌన్ వెండింగ్ కమిటీ సభ్యులు, మెప్మా పీడీ రాధమ్మ, బాలకృష్ణ, మదన్ మిశ్రా పాల్గొన్నారు.

## వందకు వందనం చెబుతున్న విద్యార్థులు



**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** శ్రీహరికోట సతీష్ దావన్ అంతరిక్ష కేంద్రం నుండి బుధవారం ఉదయం 6.23 గంటలకు ప్రయోగించిన 100వ ప్రయోగ విజయానికి 'వంద'నాలు తెలిపి ఆనందోత్సాహాలతో కేరింతలు కొట్టారు. మండలం పరిధిలోని రామచంద్రాపురం ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు. డాక్టర్ ఏపీజే అబ్దుల్‌కలాం పురస్కార గ్రహీత గండికోటసుధీర్ ఆధ్వర్యంలో 100 ప్రయోగాలకు నేతృత్వం వహించిన విక్రమ్ సారాభాయ్, సతీష్‌ధావన్ నుండి నేటి నారాయణన్ వరకు ప్రతి ఒక్కరికి హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలియజేసారు. ఈ జీఎస్ఎల్‌వీ ఎఫ్-15 ప్రయోగం 12 సంవత్సరాలపాటు సేవలందించి వాతావరణంలో మార్పులు, ఖనిజాల పరిశోధన, భూమి పొరలపై అధ్యయనం చేస్తుందన్నారు. అప్రతిహత విజయాలతో షార్ ప్రపంచంలోనే అత్యుత్తమ అంతరిక్ష కేంద్రంగా రూపొందాలని ఆకాంక్షించారు.